
మన అంకుశం
అవినీతిపై అక్షర సమరం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 89 | శుక్రవారం 3 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-


- జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో రాయలసీమకు నవశకం
- 2028లో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభం
- సున్నపురాళ్లపల్లిలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభం
- రాయలసీమ ఎవరి వల్ల నష్టపోయిందో ప్రజలు గుర్తించాలి
- జేఎస్‌డబ్ల్యూ నియోఎనర్జీ ప్లాంట్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

# ఉక్కు రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్





**(అంకుశం, జమ్మలమడుగు, జూలై 3):**
రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం సహా, ఆర్సెల్లార్ మిట్టల్, వైజాగ్ స్టీల్‌తో ఆంధ్రప్రదేశ్ ఉక్కు రాష్ట్రంగా మారుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో రాయలసీమకు నవశకం ప్రారంభమైందన్నారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపు రాళ్ల పల్లిలో జిందాల్ సౌత్ వెస్ట్ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. జేఎస్‌డబ్ల్యూ చైర్మన్, సీఎండీ సజ్జన్ జిందాల్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మలతో కలిసి సీఎం ప్లాంట్ పనులకు శ్రీకారం చుట్టారు. రాయల సీమ స్టీల్ ప్లాంట్‌తో పాటు అనుబంధంగా నిర్మిస్తున్న జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టు పనులూ సీఎం ప్రారంభించారు. ఏడాదికి 2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో రూ.16,350 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కానుంది. - మిగతా2లో






# పోర్టుల రోడ్డు అనుసంధానికి నిధులు ఇవ్వండి

## కేంద్ర మంత్రి సోనోవాల్‌ను కోరిన రాష్ట్ర మంత్రి జనార్ధన్‌రెడ్డి



**(అంకుశం, ఢిల్లీ, జూలై 3)**
సాగర్‌మాల పథకం కింద గంగవరం, అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పోర్టుల అనుసంధాన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్ -- జల మార్గాల శాఖ మంత్రి సర్బానందా సోనోవాల్‌ను రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో కలిసి ఆయన కేంద్రం మంత్రిని ఢిల్లీలో కలిసి పలు అంశాలపై చర్చించారు. ఏపీలో తీర ప్రాంత మౌలిక సదుపాయాల బలోపేతం, సకాలంలో పోర్టు ఆధారిత అభివద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. మూలాపేట పోర్టు అభివద్ధిలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ భాగస్వామ్యం, రాష్ట్రంలో పోర్టుల అభివద్ధికి ఉప్పు భూముల కేటాయింపులో కేంద్ర సహకారం కోరిన మంత్రి. సాగర్‌మాల 2.0 కింద ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం, దుగ్గరాజపట్నం మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్‌కు కేంద్ర సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో మారిటైమ్ మౌలిక సదుపాయాల కల్పనతో, తూర్పు తీరంలో ప్రధాన పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణాదిత్య, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖ డైరీ అవినీతిపై 7న హౌస్ కమిటీ సమావేశం

**(అంకుశం, అమరావతి, జూలై 3):**
విశాఖ డైరీపై వచ్చిన అవినీతి,అక్రమాల ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఈనెల 7వతేదీన అసెంబ్లీ కమిటీ హాల్లో ప్రత్యేక హౌస్ కమిటీ సమావేశం జరగనుందని రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర తెలియజేశారు. వాస్తవానికి గత నెల 29వ తేదీన ఈ హౌస్ కమిటీ సమావేశం జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడిన విషయం తెలిసిందే.




# ఇవిగో 'ఈగల్' సాధించిన ఫలితాలు

## డిప్యూటీ సీఎం పవన్‌కు నివేదికి ఇచ్చిన ఐజీ రవికృష్ణ

**(అంకుశం, అమరావతి, జూలై 3):**
రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నివారణ కోసం పని చేస్తున్న ఈగల్ విభాగం సాధించిన ఫలితాల నివేదికను ఈగల్ విభాగం చీఫ్, సైబర్ క్రైమ్ ఐజీ ఆర్.కె.రవికృష్ణ శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అందజేశారు. మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో రవికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈగల్ విభాగానికి సంబంధించిన వార్షిక నివేదిక గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు వివరించారు. సోషల్ మీడియా వేధింపులు, ట్రోలింగ్ అంశాలతో పాటు మహిళలను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై సైబర్ క్రై మ్ విభాగం ద్వారా తీసుకుంటున్న చర్యలను వివరించారు.



# విజనరీ నేతతో పనిచేయటం ఎంతో గౌరవం

## జేఎస్‌డబ్ల్యూ సంస్థ చైర్మన్ సజ్జన్ జిందాల్



**(అంకుశం, జమ్మలమడుగు, జూలై 3):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకులు దేశంలో చాలా అరుదుగా ఉన్నారని, అలాంటి విజనరీ నేతతో కలిసి పారిశ్రామిక వేత్తగా పని చేయటం తనకు ఎంతో గౌరవం అని జేఎస్‌డబ్ల్యూ సంస్థ చైర్మన్ సజ్జన్ జిందాల్ పేర్కొన్నారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపు రాళ్ల పల్లిలో జిందాల్ సౌత్ వెస్ట్ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జేఎస్‌డబ్ల్యూ చైర్మన్, సీఎండీ సజ్జన్ మాట్లాడుతూ.. వచ్చే 25 ఏళ్లలో చేయాల్సిన పనుల గురించి చంద్రబాబు ముందుచూపుతో ఆలోచన చేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో స్థానిక యువతీ యువకులకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ తరపున దాదాపు రూ.50 వేల కోట్ల మేర ఏపీలో పెట్టుబడులు పెడతామని.. ఈ పెట్టుబడులతో 50 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు ఎస్. సవిత, గొట్టిపాటి రవికుమార్, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఉక్కు రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

-మొదటిపేజీ తరువాయి

ఉక్కు ఉత్పత్తి, సోలార్ ప్రాజెక్టు ద్వారా 2,700 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 3,850 మెగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి చేసేలా నియో ఎనర్జీ సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టు చేపట్టనున్నారు. రూ.20,350 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. జమ్మలమడుగు నుంచి విజయనగరం జిల్లాలోని జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కును కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. విజయనగరం జిల్లాలో 1,166 ఎకరాల్లో అత్యాధునిక పారిశ్రామిక పార్కును జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం రూ.531 కోట్లను జిందాల్ సంస్థ పెట్టుబడిగా పెట్టనుంది. ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. విభజన తర్వాత ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, అనుమానాలు దాటుకుని రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించాం. గత పాలకులు మోసపూరితంగా శంకుస్థాపనలు చేశారు. 2019లో ఓసారి, 2023లో మరోమారు శంకుస్థాపన, భూమి పూజలు చేశారు. ఐదేళ్ల కాలంలో శంకుస్థాపనలు తప్ప ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పనులకు శ్రీకారం చుట్టాం. రాయలసీమ ఎవరి వల్ల నష్ట పోయిందో ప్రజలు గుర్తించాలి.

## చర్చలకు సిద్ధం.. ఎప్పుడైనా..ఎక్కడైనా

**హైదరాబాద్ :** ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు హరీష్ రావు ,కేటీఆర్ గురుకులాల పై ఆరోపణలు చేశారు.. ఆరోపణలు ఆధారాలతో సహా నిరూపించాలి.. మేము చర్చకు సిద్ధం గన్ పార్క్ వద్దకు వచ్చాం. మీ మాజీ మంత్రులు ఆధారాలతో సహా వస్తే ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం నాడు అయన గన్ పార్క్ దగ్గర మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ మొత్తం టెండర్లు 1143 కోట్లు ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అని ఆరోపణలు చేశారు. ప్రవీణ్ కుమార్ కరీంనగర్ ఎస్పీ గా ఉన్నప్పుడు విద్యార్థి నాయకులుగా మా నిజాయితి తెలుసు. మేము చర్చ చేయడానికి గన్ పార్క్ వద్దకు వచ్చాం. మొత్తం కొనుగోలు ప్రక్రియలో 687.77 కోట్లు టెండర్లు ,ప్రభుత్వ రంగ సంస్థలు 455.23 కోట్లు ఇవ్వడం జరిగింది..మొత్తం 1143 కోట్లు . మొత్తం టెండర్లు 1143 కోట్లు అయితే 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులు మఫాత్ లాల్ బట్టలు ధరించవద్దా. మాఫత్ లాల్ మాకు ఏమైనా చుట్టమ. తెలంగాణ పోరాట వీరులుగా మేము బహిరంగ చర్చకు సిద్ధం. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నువ్వు ఐపీఎస్ గా చేసిన వ్యక్తివి చట్టసభల్లో లేవు.. మాజీ మంత్రులు చర్చకు రావాలి. దేవాలయం లాంటి శాసనసభలో ఆరోపణలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. మొత్తం టెండర్లు కూడా 2 వేల కోట్లు కాదు, ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు . ప్రవీణ్ కుమార్ సెక్రటరీ గా గత 10 సంవత్సరాలుగా సోషల్ వెల్ఫేర్ లో మీరు చేసిన అవినీతిపై విచారణ చేయాలని సీఎం కు ముగ్గురం మంత్రులం విచారణ చేయాలని లేఖలు రాస్తామని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ గత 10 సంవత్సరాలుగా అవినీతి చేసిన వ్యక్తి ఏదో మాట్లాడడం కాదు. మేము తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర అసెంబ్లీ ముందు ఉన్నాం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. మేము ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నాం..ఎవరికి పడితే వారికి జవాబు చెప్పం.. మీ మాజీ మంత్రులు రావాలి. మీ దగ్గర ఆధారాలు తీసుకొని రావాలి. టెండర్లు పారదర్శకంగా ఉందా లేదా చూస్తాం... అందులో ఏ కంపెనీ వస్తే దానికి ఇచ్చారు. కేసీఆర్ ని కోరుతున్న ఇలాంటి దగల్బాజి వారిని జాగ్రత్తగా ఉంచండి. మేము అవినీతి చేసినట్టు నిరూపిస్తే మీ దగ్గర ఆధారాలు చూపిస్తే మేము ముక్కు నెలకు రాసి రాజీనామా చేస్తాం. శాసన సభ కి రండి చర్చిద్దాం.. లేదా ప్రెస్ క్లబ్ కి మేము మంత్రులుగా వస్తాం మీ మాజీ మంత్రులు రావాలి. ప్రజా పాలన ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరగాలని పని చేస్తున్నాం. 27 గురుకులాలు ఉంటే అందులో మీకు సంబంధించిన ప్రైవేట్ భవనాల్లో పెట్టుకున్నారు.. మేము ఎక్కడ బకాయిలు లేకుండా గ్రీన్ చానెల్ ద్వారా చెల్లిస్తున్నాం. ప్రవీణ్ కుమార్ ఒళ్ళు,నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలి..ఎవరు ఏది పడితే అది మాట్లాడితే జాగ్రత్త. కేసిఆర్ శాసనసభ కు రావాలి మేము చర్చకు సిద్ధం.. మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. మేము తప్పు జరిగితే అధికార పార్టీపైనే కోట్లాడిన వ్యక్తులమని అన్నారు.

## అరెస్టు చేసినవానికి వెంటనే విడుదల చేయాలి

**హైదరాబాద్:** బీఆర్ఎస్తో చర్చకు సిద్ధమని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి మరోసారి పారిపోయారు. సందట్లో సడేమియా అన్నట్టు... మంత్రి జూపల్లి వస్తానని చెప్పి ఆయన కూడా తోక ముడిచారు. మేమంతా ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్కు వచ్చి కూర్చున్నామని కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి రాలేదని గన్ పార్క్ కు బయలుదేరిన హరీష్ రావు గారిని ఇతర నేతలను గేటు దాటక ముందే దుర్మార్గంగా అరెస్టు చేశారు. మీరు చేసిన అవినీతి మీద, అప్పుల మీద బీఆర్ఎస్తో చర్చ అంటే ఇంత భయం ఎందుకు ? చేతకాని వాళ్లు ఎందుకు సవాళ్లు చేయాలి? కాంగ్రెస్ మంత్రులు చర్చకు వస్తే రాష్ట్ర ప్రజల ముందు అన్ని వాస్తవాలు ఉంచుదామని అనుకున్నాం. సవాళ్లు స్వీకరించే సత్తా ముఖ్యమంత్రి, మంత్రులకు లేదని మరోసారి తేలిపోయింది. దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సెషన్ పెట్టండి. 30 నెలల మీ పాలనలో చేసిన దగా, మోసం, వైఫల్యాలతో పాటు అన్ని అంశాలపై చర్చిద్దాం. హరీష్ రావు తో పాటు అరెస్టు చేసిన ఇతర నేతలను వెంటనే విడుదల చేయండని అన్నారు.

## మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీ.

## గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమం

**తిరుపతి జిల్లా :** వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని, ఇది గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమమని సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ ప్రారంభోత్సవం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు? మాట్లాడుతూ మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామిగా ఎదుగుతోందని కొనియాడారు. వీబీ జీరాంజీ కోసం కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్ర వాటా 4 వేల కోట్లు మొత్తం 11 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు సీఎం వివరించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామన్నారు.పని రోజులు వంద నుంచి 125 రోజులకు పెంచడం సంతోషించే విషయమని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వీబీ జీరామ్‌జీ కింద ఏ అభివృద్ధి పని అయినా చేసుకోవచ్చని భూసార పరిరక్షణ, రహదారులు, డ్రెయినేజీలు నిర్మించుకోవచ్చని సీఎం సూచించారు

## వారెవ్వా మీ డ్రామాలు

## బిగ్ బాస్ షోను తలపిస్తోంది

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ :** గురువారం హైదరాబాద్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లనూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు, బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ప్రతి వారం ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారని వ్యాఖ్యానించారు. అబద్దాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే. అయినా తెలంగాణ ప్రజలేమైనా ఎడ్డోళ్లనుకుం టున్నారా? మిమ్ముల్ని చూసిన నవ్వుకుంటున్నారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో డేట్, టైం,వేదిక ఫిక్స్ చేస్తాం. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పుల తోపాటు అవినీతి,అక్రమాలపైనా చర్చిద్దాం రండని అన్నారు. ప్రజల ప్రశ్నలకు జవాబి చ్చేందుకు సిద్దమా, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం రెడీ. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం రండి. మీరు ఇట్లనే డ్రామాలాడితే జనం ఛీ కొట్టడం ఖాయం. ఈ రాజకీయ బిగ్ బాస్ షోలో ప్రజలు డబుల్ ఎలిమినేషన్ కోరుకుంటున్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షిస్తున్నారని అయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

## అయోధ్య పై నబీన్ మాట్లాడరేం

## పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్ :** అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదుబీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు, కాళేశ్వరం అక్రమాలపై

## గురుకుల టెండర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం

# నేతల అరెస్ట్.. టెన్షన్...





**హైదరాబాద్ :** తెలంగాణలో గురుకులాల టెండర్ల విషయంలో రాజకీయ రగడ రాజుకుంది. ఇందులో భారీ అక్రమాలు జరిగాయని చాలా రోజుల నుంచి బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది వాటితో ఇతర కుంభకోణాలపై కూడా చర్చిద్దామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేశారు. దీనికి ప్రెస్‌క్లబ్‌ను వేదికగా చేసుకున్నారు. అయితే ఈ ఉదయం గన్ పార్క్ వద్దకు చేరుకున్న మంత్రులు చర్చకు తాము సిద్ధమని అయికే కేసీర్, హరీష్, కేటీఆర్ రావాలని సూచించారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దే చర్చిద్దామని ప్రతిసవాల్ చేశారు. అక్కడకు బయల్దేరిన హరీష్ సహా కీలక నేతలను పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో అప్పులు, అభివృద్ధి, కుంభకోణాల చుట్టే రాజకీయం తిరుగుతోంది. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిలో అవినీతి రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. దీనికి కాంగ్రెస్ కౌంటర్ ఇస్తూ వచ్చింది. బ్రోకర్లకు, డ్రగ్స్ సప్లయర్స్‌కు టెండర్లు కట్టబెట్టారని, తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎక్కడైనా చర్చకు సిద్ధమని, ముఖ్యమంత్రి వస్తారా అని సవాల్ చేశారు బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్. దీనికి కాంగ్రెస్ నుంచి కూడా అదే స్థాయిలో కౌంటర్ వచ్చింది. కాంగ్రెస్ లీడర్ బల్మూరి వెంకట్ సవాల్ స్వీకరించారు. ప్రెస్‌క్లబ్‌లో చర్చకు రావాలని అన్నారు. అందుకు ప్రవీణ్ కుమార్ సిద్ధమయ్యారు. అయితే ఈ చర్చకు ప్రవీణ్ వస్తే కుదరని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులో ఒకరు రావాలని కాంగ్రెస్ నుంచి డిమాండ్ వచ్చింది. వారు ఎక్కడైనా ప్లేస్ చెబితే తాము చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ మంత్రులు రెడీ అయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ గన్‌పార్క్ వద్దకు వెళ్లి నివాళి అర్పించి బైఠాయించారు. బీఆర్ఎస్ నేతలు ఎప్పుడు ఎక్కడకు పిలిస్తే తాము అక్కడకు వస్తామని అన్నారు. అప్పటికే తెలంగాణ భవన్‌లో రెడీగా ఉన్న కేటీఆర్, హరీష్, ప్రవీణ్‌కుమార్ గన్ పార్క్ వద్దే చర్చిద్దామని అన్నారు. మంత్రుల యాక్షన్‌కు రియాక్షన్‌గా వెంటనే హరీష్, ప్రవీణ్ కుమార్ తమ కారులో గన్‌పార్క్ వద్దకు బయల్దేరారు. గురుకులాల టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని వాటిని మంత్రుల ముందు పెట్టి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని పేర్కొన్నారు. అయితే హరీష్, ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు తెలంగాణ భవన్ గేటు దాటక ముందే అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతలు మంత్రులు ఉండే ప్రాంతానికి వెళ్తే శాంతి భద్రతల ఇష్యూ వస్తుందని అందుకే వెళ్లనివ్వబోమని స్పష్టం చేశారు. అయితే తమను మంత్రులే ఆహ్వానించారని, పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదని మండిపడ్డారు. అయినా పోలీసులు వారి కాన్వాయ్‌ను ముందుకు కదిలేందుకు అనుమతి ఇవ్వలేదు. కారులో ఉంటూనే గన్‌పార్క్ వద్ద ఉన్న మంత్రులు అజారుద్దీ, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కు హరీష్‌రావు ఫోన్ చేశారు. వాళ్లెవరూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆ విషయాన్ని మీడియాకు వివరించారు. మంత్రులు సవాల్ చేసి వెనుక నుంచి పోలీసులను అడ్డం పెట్టుకొని తప్పించుకొని పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారికి నిజంగానే తప్పు చేయలేదని కాన్ఫిడెన్స్ ఉంటే తమకు అనుమతి ఇవ్వాలని సవాల్ చేశారు. వాహనాలను వదలకపోవడంతో హరీష్ రావు కారు దిగి కాలినడకన వెళ్లేందుకు యత్నించారు. ఆయన్ని మిగతా నేతలు అనుసరించే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే పోలీసులు అలర్ట్ అయ్యారు. హరీష్‌రావుతోపాటు మిగతా నేతలను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి తరలించేశారు. ఈ క్రమంలో వారిని తరలించే వాహనాలను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంకో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదుపులోకి తీసుకున్న తర్వాత హరీష్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. మంత్రుల వద్ద విషయం లేదని అందుకే పోలీసులను అడ్డం పెట్టుకొని పారిపోయాదని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారని, అయినా సరే దీన్ని ఇక్కడితే వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు. వారి అవినీతి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

### పారిపోయారన్న కేటీఆర్

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది.ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారుతెలంగాణ అప్పులు, అవినీతి అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న సవాళ్ల రాజకీయం ఇంకా సద్దుమణగలేదు. చాలా సార్లు ఇలాంటి సవాళ్లు చేసి తప్పించుకొని పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సవాళ్లు చేసి పోరిపోయిన ప్రభుత్వం దీన్నిపై అసెంబ్లీలోనైనా చర్చించాలని డిమాండ్ చేశారు. అక్కడైతే స్పీకర్ వాళ్లకు రక్షణగా ఉంటారని అన్నారు. తమకు ఎలాంటి అడ్డంకులు లేకుండా గంట మైకు ఇచ్చి వారు ఎన్ని గంటలైనా మాట్లాడుకోవచ్చని అన్నారు. సవాల్ చేసింది వారేనని, పారిపోయింది కూడా వారేనని అన్నారు.తెలంగాణను అప్పుల్లో ముంచి ప్రభుత్వాన్ని అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దీనిపై ఎక్కడైనా చర్చకు కేసీఆర్ వస్తే సిద్ధమని సవాల్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము కూడా సిద్ధమని ప్రకటించారు. టైం, ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము చేసినవి, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవి చర్చిద్దామని అన్నారు. అయితే దీనికి స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కేటీఆర్‌తో చర్చించేందుకు తాను సిద్ధమని వెల్లడించారు. ఎక్కడో ఎందుకు తెలంగాణ భవన్‌కే వస్తానని కూడా ప్రకటించారు. గురువారం ఉదయం 11 గంటలకు చర్చిద్దామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్‌ను సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయమే కేటీఆర్, హరీష్‌రావు లెక్కలతో తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఇంతలో గన్‌పార్క్ వద్దకు చర్చకు రమ్మని మంత్రులు పిలవడంతో హరీష్‌రావు అక్కడకు వెళ్లారు. కానీ కేటీఆర్ మాత్రం జూపల్లి కోసం ఎదురు చూశారు. పన్నెండున్నర దాటిన జూపల్లి రాకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ మీడయా ముందుకు వచ్చారు. మంత్రి కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి శాలువా కూడా రెడీ చేశామని, యినా ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. అప్పులు అభివృద్ధిపై చర్చిద్దామని సవాల్ చేసి వస్తానని చెప్పిన మంత్రి పారిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మంత్రులకు, ముఖ్యమంత్రికి ఇదొక అలవాటుగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు తాము స్పందిస్తే మధ్యలో మంత్రి జూపల్లి జోక్యం చేసుకున్నారని, సరే ఆయనైనా వస్తారని అనుకుంటే తోకముడిచారని కేటీఆర్ మండిపడ్డారు. తనకు తానుగానే తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పారని, ఇప్పుడు గన్ పార్క్ అంటూ మాట మార్చారని చెప్పారు. అక్కడకు వెళ్తే చార్మినార్ అంటారని ఎద్దేవా చేశారు. ఎక్కడికైనా తాము బయల్దేరితే తెలంగాణ భవన్ దాటక ముందే అరెస్టు చేస్తున్నారని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని డ్రామా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు జూపల్లికి తన శాఖలో ఏ జరుగుతుందో తెలియదని, ముఖ్యమంత్రి, ఆయన మధ్య జరిగిన పంచాయితీకి ఒక అధికారి ఉద్యోగం వదిలి వెళ్లిపోయారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు చర్చకు వస్తానని చెప్పి పారిపోయారని అన్నారు. అసమర్థుడి జీవన యాత్రలా సీఎం రేవంత్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మించామని, దాని కంటే ఒక్క ఇంటినైనా నిర్మిస్తే దేనికైనా సిద్ధమని ప్రకటించారు.

# బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసు కుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చ డం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీ లను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ముందస్తు వ్యూహంలో భాగంగా ఉప్పల్ భగాయత్ గ్రౌండ్స్‌లో నిర్వహించాలనుకున్న భూపోరాట సభను పోలీసులు భారీ బారికేడ్లతో అడ్డుకోవడంతో కవిత తన వ్యూహాన్ని మార్చారు. ఎలాగైనా నిరసన గళాన్ని వినిపించి తీరుతామని సభా వేదికను మేడిపల్లి – చెంగిచెర్ల, బోడుప్పల్ సరిహద్దుల్లో ఉన్న భగయత్ నగర్ మైదానానికి మార్చారు. కవిత నేతృత్వంలో కార్యకర్తలంతా ఒక్కసారిగా ఆ ప్రాంతానికి దూసుకెళ్లడంతో అక్కడ ఒక్కసారిగా హైడ్రామా నెలకొంది. అయితే అప్పటికే విషయం తెలుసుకున్న వందలాది మంది పోలీస్ బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆందోళనకారుల ను నిలువరించే ప్రయత్నం చేశాయి.ఈ క్రమంలో పోలీసులకు, తెలంగాణ రక్షణ సేన శ్రేణులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.




నిరసనకారులను చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు గట్టిగా ప్రయత్నించడంతో అక్కడ లాఠీచార్జ్ జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ తీవ్రమైన తోపులాట మధ్య కల్వకుంట్ల కవిత నియంత్రణ కోల్పోయి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమెకు చేతులు, మోకాళ్లకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రభుత్వం తాము అడిగిన న్యాయమైన డిమాం డ్లపై చర్చించకుండా, ఇలా పోలీసులతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యమా అని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం అత్యంత నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు కవితను, ఇతర ముఖ్య నేతలను బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. ఆమెను అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు అక్కడి నుండి నేరుగా బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించాయి. తాము కేవలం ఎన్నికల హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా పోరాడుతుంటే, ప్రభుత్వం లాఠీలు, రబ్బరు తూటాలతో భయపెట్టాలని చూస్తోందని, ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని కవిత స్టేషన్ నుంచి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కవిత అరెస్ట్ వార్త తెలియడంతో బొల్లారం పోలీస్ స్టేషన్ వద్దకు టీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ భూపోరాట పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడిని పెంచాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించి, భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని, కానీ తమ పార్టీ నిరుద్యోగులు, మహిళలు, ఉద్యమకారుల పక్షాన నిరంతరం పోరాడుతుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఘటనతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి 'తెలంగాణ రక్షణ సేన' క్షేత్రస్థాయిలో మరింత దూకుడుగా వెళ్లేందుకు సిద్ధమవుతు న్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో విశ్లేషణలు వస్తున్నాయి.అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఎస్ఐఆర్ ను వేగవంతంగా చేపట్టాలి

**– : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..**

**– : అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆర్టీవో ఆఫీస్ కార్యాలయం ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..**




**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 03 :**అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో– ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆర్టీవో ఆఫీస్ కార్యాలయం ప్రాంతాల్లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పోలింగ్ స్టేషన్ నంబర్.274, ఆర్టీవో ఆఫీస్ కార్యాలయం పరిధిలోని పోలింగ్ స్టేషన్ నంబర్.275 కింద ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి తీసుకోవడాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. బిఎల్ఓ, ఓటర్లతో మాట్లాడారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ఎలా చేస్తున్నారు, ఎలా పూర్తి చేస్తున్నారు, అందరికీ ఫారాలు అందాయా, తదితర వివరాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

– ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీలోపు ఎస్ఐఆర్ కార్యక్రమంను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ పై ఎలాంటి అలసత్వం ఉండరాదని, ఈ ప్రక్రియను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు, బిఎల్ఓలకు మెప్మా పరిధిలోని ఆర్పీలు, సిబ్బంది సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, సూపర్వైజర్, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు ప్రారంభం

**– వేదాద్రి–కంచల ఎత్తిపోతల పథకం ఎంపీ నిధులతో నేడు మోటార్ పంపు పనులు పునరుద్ధరణ కార్యక్రమం**

**– వేదాద్రి కంచల పునరుద్ధరణ పనులను ప్రారంభించిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే సౌమ్య ఎమ్మెల్యే తాతయ్య**




**అంకుశం న్యూస్ విజయవాడ జులై 3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం నిర్మించబడిన సంగతి అందరికీ తెలిసిందే కొన్నాళ్లపాటు 4 పంపు సెట్లు బాగానే పని చేసిన కాలక్రమేణా సమస్యలు రావడం వలన అనేక పర్యాయాలు మర్మతులు చేయడం జరిగింది. అయితే గత వైసిపి హయాంలో పూర్తిగా ఈ పథకం మరుగున పడింది గత ఐదు సంవత్సరాలలో వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని పట్టించుకున్న వారే లేరు మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీ కేశినేని చిన్ని చొరవ తో పనులు మరమ్మత్తులకు స్వయంగా ఎంపీ నిధులతోనే శ్రీకారం చుట్టారు 33 లక్షల ఎంపీ నిధులతో నేడు పనుల పునరుద్దరణ చేపట్టారు ఈ పునరుద్ధరణ కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి ప్రారంభించారు.ఈ నిధులను ఉపయోగించి 3వ నంబర్ పంపు ను పని చేసే స్థితి లోనికి తీసుకురానున్నారు. ముఖ్యంగా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నందిగామ జగ్గయ్యపేట ప్రాంత రైతులంతా ఎన్నో ఇబ్బందులు పడి ఎన్ని పర్యాయాలు గత నాయకులు అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని వద్దకు రైతులు వచ్చి అభ్యర్థించిన మేరకు వెంటనే ఎంపీ నిధుల నుంచి పనుల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు ఈ పథకం ద్వారా సుమారుగా 17 వేల ఎకరాలకు పైగా ఉన్న ఆయకట్టుకు నీరు అందుతుంది దీనితో రైతులకు ఎంతగానో మేలు చేకూర్చి లాభదాయకంగా ఈ పథకం మారుతుంది. 2014 19 టిడిపి ప్రభుత్వంలో వేదాద్రి కంచల లిఫ్ట్ స్కీం నిర్వహణ కోసం 5.36 కోట్లు ఖర్చు చేసి సాగునీరు అందించినట్లు ఎంపీ తెలియజేశారు. 2027 ఖరీఫ్ సీజన్ నాటికి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు శరవేగంగా చేస్తామని తెలియజేశారు.వేదాద్రి కంచల స్కీం గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తొచ్చేది దేవినేని వెంకటరమణ మరియు దేవినేని ఉమామహేశ్వరరావు అని ఎంపీ చిన్ని తెలియజేశారు రాష్ట్రంలోని లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చి లక్షలాది రైతులకు శాశ్వత సాగునీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు త్వరలో నందిగామలో ఆయుష్ హాస్పిటల్ కు సైతం శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు అనేక పరిశ్రమలు జగ్గయ్యపేట నందిగామ పరిధిలో రానున్నట్లు ఎంపీ చిన్ని స్పష్టం చేశారు. పోలంపల్లి ప్రాజెక్టు పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని వేదాద్రి కంచల స్కీంకు 15 కోట్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు ఎంపీ చిన్ని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ కోటా వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకం చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, ఇరిగేషన్ సలహాదారులు వెంకటేశ్వరరావు ఐడీసీ ఎండీ తిరుమలరావు మరియు అన్ని నీటి సంఘాల నాయకులు పాల్గొన్నారు

## అనంతపురం శారదనగర్ లో దొంగ నోట్ల తయారీ కలకలం....




**అంకుశం న్యూస్, అనంతపురం ,జూన్ : 3 :**శారద నగర్లోని ఓ ఇంటిపై విజయవాడ పోలీసుల దాడి... రాజు, సురేష్ అనే ఇద్దరు నిందితులు రెడ్ హ్యాండెడ్గా అరెస్ట్... రాత్రి 10 గంటల సమయంలో దొంగ నోట్లు ముద్రిస్తుండగా పట్టివేత... విజయవాడకు చెందిన మరికొందరితో కలిసి ముఠాగా పనిచేస్తున్నట్లు అనుమానం..పక్కా సమాచారంతో అనంతపురానికి చేరుకున్న విజయవాడ పోలీసులు.. దొంగ నోట్ల ముద్రణ యంత్రాలు, ల్యాప్టాప్, సెల్ఫోన్లు స్వాధీనం.. ముద్రించిన నకిలీ కరెన్సీని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం... తదుపరి విచారణ కోసం ఇద్దరు నిందితులను విజయవాడకు తరలింపు... ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## వైఎస్సార్ సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ గా కరణం భీమరెడ్డి

**– నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు,వైసీపీ పార్టీకి మరింత సేవ చేస్తా కరణం భీమిరెడ్డి**



**అంకుశం న్యూస్ విడపనకల్ జూలై 3 :** వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ సమన్వయకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డి, యువనేత వై.ప్రణయ్ రెడ్డి చొరవతో ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్ మండలానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డిని రాష్ట్ర పంచాయతీరాజ్ అఫీషియల్ స్పోక్స్పర్సన్గా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ,వై.విశ్వేశ్వర్ రెడ్డికి,వై.ప్రణయ్ రెడ్డికి కరణం భీమిరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ కార్యక్రమాలు, జగనన్న ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ,వైఎస్సార్సీపీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**– సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్**



**బుక్కరాయసముద్రం అంకుశం జులై 3:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ వజ్రం గంగరాజు కుటుంబంలో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండి ఆనందకరమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ సాకే శైలజానాథ్ రాకతో వివాహ వేడుకకు మరింత శోభ చేకూరిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సాకే శైలజానాథ్ కి వజ్రం గంగరాజు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నియోజకవర్గం లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై:** అనపర్తి మండలం రామవరం గ్రామంలో అన్నదమ్ములు మల్లిడి అబ్బాయి రెడ్డి మల్లిడి భాస్కర్ రెడ్డి మాతృమూర్తి మల్లిడి సూరయ్యమ్మ ఇటీవల మరణించారు. ఆమె కుటుంబ సభ్యులను, అనపర్తి మండలం పులగుర్త గ్రామంలో వైయస్ఆర్సీపీ నాయకుడు మల్లేశ్వరపు వెంకన్న కుమార్తె చాగంటి కుమారి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. ఆమె కుటుంబ సభ్యులను, బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకట రామారెడ్డి ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వారిని పరామర్శించిన అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సిపి మండల పార్టీ కార్యదర్శి కర్రి గాంధీరెడ్డి, గ్రామ సేవాదళ్ అధ్యక్షులు నల్లమిల్లి ఆదినారాయణ రెడ్డి (బాబ్జి), మాజీ పంచాయతీ వార్డు మెంబర్ కర్రి రామచంద్రారెడ్డి, గ్రామ యువజన విభాగం అధ్యక్షులు చింతా ప్రభాకర్ రెడ్డి, గ్రామ యువజన విభాగం ఉపాధ్యక్షులు నల్లమిల్లి మణికంఠ రెడ్డి, పులగుర్త గ్రామ అధ్యక్షులు పడాల సూరారెడ్డి, గ్రామ అధ్యక్షులు అనపర్తి గోపాలకృష్ణ, ఎంపీటీసీ శ్రీమతి గుత్తుల మహాలక్ష్మి విజయ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమగిరి రాజు, సీనియర్ నాయకుడు సత్యనారాయణ రావు, యవజన విభాగం అధ్యక్షులు దాసరి రమేష్, నాబార్డు మాజీ డైరెక్టర్ గుబ్బల లాజర్ బాబు, కోణాల రామకృష్ణారెడ్డి, అనపర్తి గ్రామం నల్లమిల్లి శ్రీనివాస్ రెడ్డి, ద్వారంపూడి దుర్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**అంకుశం న్యూస్ పుట్టపర్తి చిలమత్తూరు, జూలై,3:** చిలమత్తూరు మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను, ప్రజలకు అందుతున్న సేవలను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హాజరు పట్టిక, వివిధ రిజిస్ట్రేషన్ దస్త్రాలు, మరియు పెండింగ్ ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రిజిస్ట్రేషన్ సేవలను నిర్దేశిత సమయాల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, అవినీతికి తావులేకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు. కార్యాలయ రికార్డులను ఎప్పటికప్పుడు కంప్యూటరీకరించి, భద్రపరచాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, సమస్యలపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బంది మరియు సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రెక్కల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని




**కనిగిరి జూలై 3 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, వగ్గంపల్లి గ్రామ వాస్తవ్యులు రెక్కల వెంకటరమణ రెడ్డి, శ్రీమతి లలిత దంపతుల కుమారుడు గౌతమ్ రెడ్డి, ముచుమారి బ్రహ్మారెడ్డి, శ్రీమతి రమణమ్మ దంపతుల కుమార్తె ప్రవల్లిక ల వివాహ వేడుకలు గురువారం రాత్రి పామూరు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాలులో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రా ఉమామహేశ్వరరావు, వడ్లమూడి నాగేంద్రరావు, మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, కంబాలదిన్నె టిడిపి నాయకులు మన్నం రమణయ్య, వగ్గంపల్లి టిడిపి నాయకులు చావా సుబ్బారావు, ఉప్పుగళ్ల సురేష్, తిరివీధి జనార్దన్ రావు, పచ్చావా బాబు, మెడ బలిమి వెంకట్రావు, రెక్కల వారి కుటుంబ సభ్యులు, బైరెడ్డి వారి కుటుంబ సభ్యులు, ముచు మారి వారి కుటుంబ సభ్యులు, తదితర బంధుమిత్రులు ,శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ఎంపీ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ను కలిసిన టిడిపి మహిళా నాయకురాలు బుక్కరాయ సముద్రం




**అంకుశం న్యూస్ జూలై 3:** అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ని మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మన్నేరు కొండమ్మ పరమేష్ శుక్రవారం ఉదయం కలిశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కు శాలువాతో సన్మానించారు. పరమేష్ ఆరోగ్యం బాగాలేదని దగ్గరకు వచ్చి ఆరోగ్యం ఎలా ఉంది పరమేష్ అన్నా అని ప్రేమగా మాట్లాడారనీకొండమ్మ తెలిపారు. ఆరోగ్యం జాగ్రత్త అన్న అని ఎంపీ సూచించారన్నారు. ఎంపీ చేతులు మీదుగా మరొక్కసారి నా మెడలో కండువా వేశారన్నారు. నాకు చాలా సంతోషం గా ఉందన్నారు. చాలా బాగా మాట్లాడారు అక్క పార్టీకి బాగా పని చేయండి మీ నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలు వస్తున్నాయి మంచి మెజారిటీతో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే సునీతమ్మ తెలిపారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తామని మన్నేరు కొండమ్మ పరమేష్ తెలిపారు.

## కర్నూలులో జనసేన నిర్మాణ సారథుల దరఖాస్తుల స్వీకరణ లో పాల్గొన్న కాకినాడ ఎంపీ ఉదయ్



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 03:** కర్నూలు పార్లమెంట్లో నాలుగవ రోజు కూడా విజయవంతంగా కొనసాగిన జనసేన నిర్మాణ సారథుల దరఖాస్తుల స్వీకరణ పార్టీ బలోపేతమే లక్ష్యంగా, అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ దూరదృష్టితో చేపట్టిన జనసేన నిర్మాణ సారథుల ఎంపిక ప్రక్రియ కర్నూలు పార్లమెంట్లో నాలుగవ రోజు కూడా విశేష స్పందనతో విజయవంతంగా కొనసాగిందని కాకినాడ ఎంపీ, కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనసైనికులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పించడమే జనసేన లక్ష్యం. రేపటితో దరఖాస్తుల స్వీకరణ ముగియనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాచారం అందించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## వధూవరులను ఆశీర్వదించిన సామకోటి ఆదినారాయణ



**అంకుశం న్యూస్,పుట్టపర్తి,జూలై:3:**పుట్టపర్తి ఆర్.వి.జె కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులు అమృత,సురేష్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ.

# పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

## – జనసేన పరిశీలకుడు ఎమ్మెల్యే పంచకర్ల

**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా రిపోర్టర్ జూలై 03:** మండపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మంగళవారం ఆరంభం అయింది. మండపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ , రాష్ట్ర నీటి సరఫరా అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు , కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ , రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పొలిశెట్టి చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమలాపురం పార్లమెంట్ పరిధిలోని 28 మంది సభ్యులు ఉన్న కమిటీ సమావేశంలో పాల్గొని, పార్టీ నిర్మాణ సారథులుగా బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావమైన 2014 మార్చి 14 నుంచి నేటి వరకు పార్టీ కోసం అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించాలన్నది పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంకల్పమని తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో సేవాభావంతో పనిచేసే జనసైనికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సినీ రంగంలో అత్యున్నత స్థాయిని వదులుకుని ప్రజాసేవనే పరమావధిగా రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం ముందుకు వస్తున్న నాయకులు, జనసైనికుల నుంచి పారదర్శకంగా దరఖాస్తులను స్వీకరించి, వాటిని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పరిశీలనకు పంపనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్, మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు నాయకత్వ అవకాశాలను కల్పించే ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరిస్తోందని అన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించిన ప్రతి జనసైనికుడికి సముచిత గుర్తింపు లభించేలా ఈ సమాచార సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా అర్హత, సేవాభావం, ప్రజలతో అనుబంధాన్ని ప్రామాణికంగా తీసుకుని పార్టీ నిర్మాణ సారథులను ఎంపిక



చేయనున్నట్లు వెల్లడించారు. మండపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మేక సూర్యభాస్కరరావు, జన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సరాకుల అబ్బులు, మండపేట పట్టణ జన సేన అధ్యక్షులు నామాల చంద్రరావు, మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె ప్రసాద్, కపిలేశ్వరపురం మండల జన సేన అధ్యక్షులు తుట్టపు నాగరాజు, రాయవరం జన సేన మండల అధ్యక్షులు వల్లూరి సత్య ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రితో చెరుకూరి రవి



**.పోరుమామిళ్ల / జమ్మలమడుగు జూలై 03(అంకుశం పత్రిక):** జమ్మలమడుగు... రాయలసీమ స్టీల్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును హెలిప్యాడ్ వద్ద బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెరుకూరి రవి కుమార్ నాయుడు మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలపి ఆహ్వానం పలికారు.

## అంగన్‌వాడీ కార్యకర్త లకు,ఆయాలకు నియామక పత్రాలను అందజేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 3** : ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఐదు మండలాల నుండి ఎంపికైన 23 మంది అంగన్‌వాడీ ఆయాలలో 19 మందికి రాష్ట్ర ఆర్థిక శాఖ ,ప్రణాళిక, వాణిజ్య పనులు మరియు శాసన సభ వ్యవహారల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన కుక్కర్లను కూడా మంత్రి పయ్యావుల కేశవ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా నియమితులైన ఆయాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా, ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ డాక్టర్ బి. ఎన్. శ్రీదేవి,సూపర్‌వైజర్లు అరుణ, ధనశేఖర్,అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆఫీస్ లో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్ కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**అంకుశం న్యూస్,నల్లమాడ,జులై: 3:** శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గం, నల్లమాడ మండలం ఎంపీడీవో ఆఫీస్ లో ప్రజా సమస్య లపై గ్రీవెన్స్ కు ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూ రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసి నరసింహులు, మండల ఎంపీడీవో, ఎమ్మార్వో,ఎస్సై, మండల కన్వీనర్ శంకర్,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్ సి సి ఎన్రోల్మెంట్ కార్యక్రమం!



**అంకుశం న్యూస్ ధర్మవరం. జులై 3:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరంలో ఉన్నది. ఈ పాఠశాల నందు ఎన్ సి సి ఎన్రోల్మెంట్ (క్యాడేట్స్ ఎంపిక ) జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఈ రామకృష్ణ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూఈ ఎన్రోల్మెంట్ కి 6 ఏ బేటాలియన్ అనంతపురం నుండి సుబేధర్ కైలాష్ ,హవాల్దార్ గోపి పాఠశాల విద్యార్థులకు దేహ దారుఢ్య పరీక్షలు అయినా రన్నింగ్, పుషప్స్ తదితర పరీక్షలు నిర్వహించి 50 మంది విద్యార్థులు ఎంపికయారని వారు తెలిపారు. అనంతరం కేర్ టేకర్ ఆఫీసర్ నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడానికి, దేశానికి సేవ చేసే అవకాశం రావటాని హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మన ప్రభుత్వ ధ్యేయం


**– కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్**



**అంకుశం న్యూస్,కదిరి ,జులై: 3:** కదిరి పట్టణం మున్సిపల్ 6వ వార్డు న్యూ అమీన్ నగర్, కందికుంట నారాయణమ్మ కాలనీ కి సంబంధించిన ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసి,వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట. హౌసింగ్, పన్షన్లకు, రామాలయం గుడి,న్యూ అమీన్ నగర్ కాలనీ నందు కరెంట్ లో ఓల్టేజ్ సంబంధించిన పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి రావడం జరిగింది.ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా,ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు నా కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదిరి నియోజకవర్గంలో పులి సంచారం కలకలం భయాందోళనలో ప్రజలు





**అంకుశం న్యూస్, తనకల్లు,జూలై:3:** కదిరి నియోజకవర్గం, తనకల్లు మండలం, బొంతలపల్లి గ్రామం పరిధిలో పులి సంచారం కలకలం రేపింది.గ్రామానికి సమీపంలోని కొండకింద ప్రాంతం వద్ద హంద్రీనీవా కాలువ దగ్గర పులి కనిపించిందని స్థానికులు చెబుతున్నారు.దీంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల సమయంలో కొంతమంది రైతులు పొలాలకు వెళ్లినప్పుడు పులి వెళ్లడం,అడుగుజాడలు గమనించారని తెలిపారు.మరికొందరు దూరం నుంచి పులిని చూసినట్లు చెబుతున్నారు.ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది.ముఖ్యంగా పశువులు,చిన్నపిల్లల భద్రతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పులి సంచారం నేపథ్యంలో గ్రామస్థులు రాత్రివేళ బయటకు రావడానికి భయపడుతున్నారు. పశువులను బయటకు తీసుకెళ్లడానికీ వెనుకాడుతున్నారు. వెంటనే అటవీ శాఖ అధికారులు స్పందించి పులిని పట్టుకోవాలని లేదా అడవిలోకి తరలించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాజీఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్:** పెదపూడి మండలం దోమాడ గ్రామంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి, శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి, మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి, స్వరూపిణి, మహాగణపతి, హనుమంతుల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు స్వామివార్లకు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత స్థానాలకు..

**– కాశినాయన ఎంఈఓ నిర్మల & ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళజ్యోతి**



**.పోరుమామిళ్ల / కాశి నాయన, అంకుశం పత్రిక, జులై 03:** కాశినాయన మండలంలోని వరికుంట్ల కస్తూర్బా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానిగాను పదవ తరగతిలో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని పాలూరి పవిత్రకు గురువారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి 10,116/-ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ముఖ్య అతిధిగా హాజరైన కాశి నాయన మండల విద్యాశాఖ అధికారిని నిర్మల మాట్లాడుతూ... విద్య అనేది మనిషికి నిజమైన ఆభరణము అన్నారు. కష్టపడి చదివితే విద్య ఉన్నత స్థానాలకు చేర్చుతుందని ఉపాధ్యాయిని పరిమళజ్యోతి అన్నారు. మండల టాపర్ పవిత్రను ఎంఈఓ, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ పాలెం మెర్సి రాణి, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే బండారు

## – రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**అంకుశం న్యూస్ కోనసీమ జిల్లా రిపోర్టర్ జులై 03:** మీ భూమి మీకే సొంతం, ఆ భూమిపై మరెవ్వరికీ హక్కు లేదు అని చాటడానికి రాజముద్రతో రైతన్నలకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లిలో శుక్రవారం జరిగిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతన్నలకు పాస్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్నదాతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. తాత, ముత్తాతల నుంచి వచ్చిన ఆస్తులను కాపాడుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి వైసీపీ హయంలో ఉండేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో అన్నదాతల భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సరిహద్దు రాళ్లపై, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ తన బొమ్మలు వేసుకుని రైతన్నలకు తీవ్ర అన్యాయం చేశాడన్నారు. అలాగే దానికి తోడుగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి కోర్టులకు కూడా వెళ్లకుండా చేసి తమ చెప్పు చేతల్లో రైతుల హక్కులు పెట్టుకున్నారన్నారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే రద్దు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో పంపిణీ చేస్తున్నామన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇదే నిదర్శనమన్నారు. నా పూర్వీకుల ఆస్తి నా సొంతం అనేలా రాజముద్రతో పుస్తకాలు ఇస్తున్నామన్నారు. అలాగే రీసర్వేలో జరిగిన అవకతవకలు, రైతులు పడుతున్న ఇబ్బందులు చక్కదిద్దడానికి ప్రభుత్వం పెనుమార్పులు తీసుకువచ్చిందన్నారు. పాసు పుస్తకాల్లో ఏదైనా తప్పులు దొర్లితే సరిచేయడానికి కలెక్టర్ వరకూ వెళ్లాల్సిన అవసరం లేకుండా కలెక్టర్ కి, జాయింట్ కలెక్టర్ కి ఉన్న అధికారాలను ఆర్డీవోలకు, తాసిల్దార్ల కి బదిలీ చేసి రైతులకు ఎంతగానో



మేలు జరిగేలా చేశారన్నారు. దీనితో రైతులకు ఏర్పడుతున్న ఇబ్బందులు స్థానికంగా పరిష్కరించడానికి సులువైన మార్గం ఏర్పడిందన్నారు. అయినా ఇంకా అనేకచోట్ల చాలా సమస్యలు నెలకొని ఉన్నాయని వాటన్నిటినీ పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన తెలుగుదేశం నాయకులు



**అంకుశం న్యూస్, నల్లమాడ,జూలై:3:**స త్యసాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం, నల్లమాడ మండల పరిధిలో గల వివిధ ప్రాంతాలలోని స్కూళ్లలో (1) కేజీబీవి స్కూల్ (2)బాలుర ఆశ్రమ స్కూల్(3) రామాపురం గురుకుల పాఠశాల లో చేరు విద్యార్థులు ఇతర మండలాల నుంచి కాకుండా స్థానిక మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే ప్రతి తరగతి కి 40 మంది విద్యార్థులు ఉన్నారని వాటి సంఖ్యను 50 పెంచి విద్యార్థులకు న్యాయం చేయాలని ముఖ్యంగా తల్లిదండ్రులేని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ,ఉన్నత అధికారులతో ఈ విషయాన్ని చర్చించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి నల్లమాడ ఎంపీడీఓ ఆఫీసులో జరిగిన ప్రజా గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేసిన హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,మైలే శంకర్.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,పుట్ల రవీంద్ర,డైరెక్టర్ నాగే నాయక్,అరవింద్ బాబు,మధుసూదన్ రెడ్డి,నితీష్ కుమార్, శివ ప్రసాద్ రెడ్డి,ఎన్ నరసింహులు,ప్రసాద్ రెడ్డి,మణి కుమారి, అశోక్ కుమార్,జి శివారెడ్డి,చంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, అక్కులప్ప,జి దామోదర్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.